తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
17 జనవరి 2025
సంపుటి : 205
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఢిల్లీలో సీఎం రేవంత్
# బిజీ బిజీ

- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన
- తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు,

**న్యూఢిల్లీ,తరంగాలు**
ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ -మిగతా 2 లో



# డాకింగ్ ప్రక్రియ విజయవంతం

- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్రమండలానికి మనుషులను పంపాలని యోచన

**హైదరాబాద్, తరంగాలు**
ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో -మిగతా 2 లో




# నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

- కత్తితో పొడిచిన దుండగుడు
- అనుమానాస్పద వ్యక్తి తచ్చాడుతుండగా అడ్డుకున్న సైఫ్
- తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు

**ముంబై,**
బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా -మిగతా 2 లో

## లై డిటెక్టర్ పరీక్షలకు
# రేవంత్ రెడ్డి సిద్ధమా

- ఏసీబీ అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు
- తప్పు చేయలేదు..చేయబోను కూడా
- మరోమారు విచారణకు పిలిస్తే వస్తా
- ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కేటీఆర్



**హైదరాబాద్,తరంగాలు**
ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు.-మిగతా 2 లో




# 18న ఏపీకి అమిత్ షా రాక

రెండ్రోజుల పర్యటించనున్నట్లు వెల్లడి

**అమరావతి,**
ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 18వ తేదీన రాబోతున్నారని గురువారం బిజెపి ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా 18వ తేదీ రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం -మిగతా 2 లో

# నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

- ఒకే రోజు.. ఒకే షిఫ్టులో పరీక్షల నిర్వహణ
- పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన




**న్యూఢిల్లీ,**
దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల-మిగతా 2 లో

# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

- ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం
- సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త
- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ,తరంగాలు**
పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో -మిగతా 2 లో



# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

12మంది మావోలు హతమైనట్లు ప్రకటన

**రాయపూర్,**
ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ -మిగతా 2 లో

# డాకింగ్ ప్రక్రియ విజయవంతం

(మొదటి తరువాయి)

ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

# నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

(మొదటి తరువాయి)

గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది. గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ) లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి. ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో 'మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా, అభిమానులు

# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

(మొదటి తరువాయి)

తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ్ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం



తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)

అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ - ల) లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ

(మొదటి తరువాయి)

చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

## లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా

(మొదటి తరువాయి)

'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చుపుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఆ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు.

## 18న ఏపీకి అమిత్ షా రాక

(మొదటి తరువాయి)



విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని.. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేయనున్నారు. 19వ తేదీన కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్ఐడీఎం ప్రాంగణాలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)



ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు. ఇటీవల చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు

# "ఛలో మానుకోటకు" ఉద్యమకారులు తరలిరావాలి







**-ఉద్యమ కారుల ఆత్మ గౌరవ యాత్రను విజయవంతం చేయాలి**

**-టఫ్ మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్**

**వర్ధన్నపేట ప్రతినిధి ,16జనవరి,తరంగాలు :** ఛలో మానుకోట సభకు ఉద్యమకారులు తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ లు కోరారు.గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టఫ్ మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ లుమాట్లాడారు.ఈ నెల 19 వ తేదిన మానుకోటలో జరిగే ఉద్యమకారుల ఆత్మ గౌరవ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులపై సీమాంధ్రులు చేసిన దాడిని తిప్పి కొడుతూ తెలంగాణ మానుకోట రాళ్ళ రుచి చూపించిన నాటి తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తి ని పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ అంతా ఐక్యంగా ఆత్మగౌరవం, సంక్షేమం, కోసం మానుకోటకు తరలిరావాలన్నారు. ఈ నెల 19 వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతారం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మానుకోటలోని అమరవీరుల స్థూపం వరకు పాదయాత్రగా చేరుకొని అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని,జార్ఖండ్ తరహాలో పెన్షన్ 25000 వేలు అందజేస్తామని చెప్పిన హామీలను తుచా తప్పకుండ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు బొజ్జ ప్రభాకర్,మాడిశెట్టి లక్ష్మణ్,వన్నాల శ్రీనివాస్, ఆరెల్లి కుమారస్వామి,చిదురాల కేదారి, విలాసారపు వెంకట్, షబ్బీర్,సాయన్న,కన్నం కుమారస్వామి, రమేష్ బానోతు,గోధుమల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైఖానస క్రికెట్ ప్రీమియం లీగ్ మ్యాచ్లు ప్రారంభం



**మఠంపల్లి, జనవరి16,తరంగాలు**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో ఎస్సీఎల్ స్కూల్ గ్రౌండ్స్ నందు జరుగుతున్న క్రికెట్ ప్రీమియం లీగ్ మ్యాచ్లు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ మ్యాచ్లను తోమాటి శ్రీనివాసాచార్యులు,తూమాటి కృష్ణమాచార్యులు, అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, తోమాటి రామాచార్యులు, బొౖరా వాసుదేవాచార్యులు, మోహన్ కృష్ణ ప్రారంభించారు.మొదటి మ్యాచ్ గౌతమస్,భృగు వారియర్స్ తలపడగా గౌతమస్ విజయం సాధించింది, రెండవ మ్యాచ్ హంటర్స్, ద్వారకా వారియర్స్ తలపడగా ద్వారకా వారియర్స్ విజయం సాధించింది,మూడో మ్యాచ్ వి కనసరైజర్స్, బృగు వారియర్స్ స్థలపడగా వికనస వారియర్స్ విజయం సాధించింది.

# ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి







**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనికి చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 16,(తరంగాలు):** ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్,మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని దంతాలపల్లి, నరసింహాలపేట,చిన్న గూడూరు మండలల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దంతాలపల్లి మండలం ఆగపల్లి, గున్నపల్లి గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి సంబంధిత వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు క్యాంప్ లు నిర్వహించాలన్నారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.జనవరి 26,నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సిద్ధం కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలు కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.




# బంజారా టైగర్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిన డాక్టర్ మౌనిక**





**అడవిదేవులపల్లి, 16జనవరి, తరంగాలు :** అడవిదేవులపల్లి మండలం గొన్యాతండా గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా బంజారా టైగర్ యూత్ ఆధ్వర్యంలో లాలీ మైసమ్మ గుడి సెంటర్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల ప్రదర్శనకు ముఖ్య అతిథిగా డాక్టర్ మౌనిక హాజరయ్యారు. ముగ్గుల పోటీలో తండా మహిళలు,యువతలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు.తండ మహిళలు వేసిన ముగ్గుల ప్రదర్శనను డాక్టర్ మౌనిక తిలకించారు.ఈ పోటిల్లో గెలుపొందిన విజేతలకు డాక్టర్ మౌనిక చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బంజారా టైగర్ యూత్ సభ్యులు,తండ ప్రజలు,మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం

**సూర్యాపేటజిల్లాబ్యూరో,జనవరి 16, తరంగాలు**

అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి 83 వ జయంతిని హుజూర్ నగర్ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా,రాజ్యసభ సభ్యుడిగా విపక్ష నేతగా కేంద్ర సమాచార శాఖ మంత్రిగా,కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా అన్ని పదవులకు సూదిని జైపాల్ రెడ్డి వన్నెతెచ్చారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ అన్నారు. పల్లె నుంచి ఢిల్లీ దాకా ఎదిగిన జైపాల్ రెడ్డి అన్ని వర్గాలకు అన్ని రంగాలకు న్యాయం చేశారని ముస్లిం మైనార్టీలకు అనేక రకాల సహాయ సహకారాలు అందించారని అన్నారు.ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జైపాల్ రెడ్డి పేరును ఖరారు చేస్తూ తెలంగాణ మంత్రిమండలి తీర్మానించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు షేక్ బిక్కన్ సాహెబ్, మహమ్మద్ శంషుద్దీన్ సయ్యద్ అజ్మతుల్లా షేక్ జానీ మియా షేక్ ఖాదర్ ఎండి జలీల్ ఎండి రహీం షేక్ హుస్సేన్ షేక్ పాష షేక్ మీరా షేక్ నాగుల్ ముస్తఫా జానీ తదితరులు పాల్గొన్నారు.



# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టర్,కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు.అగ్నిమాపక పరికరాలు,సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు.భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్.స్వామి, ఎన్నికల డిటి అన్సారీ,అధికారులు తదితరులు ఉన్నారు.

# ఉపకారవేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 16 (తరంగాలు)**
తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలు చేయుచున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణములు మరియు వాణిజ్య సంస్థలు, కర్మాగారములు, మోటారు రవాణా సంస్థలు సహకార సంస్థలు ధార్మిక లేదా ఇతర ట్రస్టులలో పని చేయుచున్న కార్మికుల పిల్లలు మరియు కార్మికులకు వివిధ కోర్సులలో 2023-24 విద్యాసంవత్సరములో ఉత్తీర్ణులయిన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనముల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తు ఫారములు సంబంధిత, సహాయ కార్మిక కమిషనర్ వారి కార్యాలయములో పొందవచ్చునని పూర్తిచేసిన దరఖాస్తులు 15-02-2025 లోపుగా సంబంధిత కార్మిక శాఖ కార్యాలయములో సమర్పించవలెనని అసంపుర్తిగాయున్న లేక గడువు తరువాత సమర్పించబడిన దరఖాస్తులు తిరస్కరించబడునని కార్మిక శాఖ అధికారి రమేష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు 10వ తరగతి, ఐ.టి.ఐ, వారికి 1000 రూపాయలు, పాలిటెక్నిక్ 1500 రూపాయలు, ఇంజనీరింగ్ మెడిసిన్, బి.ఎస్.సి. (అగ్రికల్చర్ ) బి.ఎస్.సి. (వెటర్నరి), బి.ఎస్.సి. (నర్సింగ్ ), వి.ఎస్.సి. (హార్టికల్చర్ ) బి.సి.ఎ,యం.సి.ఎ, బి.పార్మసి, యం.పార్మసి, బి.బి.ఎ. యం.బి.ఎ.. డిప్లమా ఇన్ మెడికల్ లేబోరెటరీ టెక్నిషియన్,పి.జి.డిప్లమా ఇన్ మెడికల్ లేబోరెటరీ టేక్నిషియన్ కోర్సులు పూర్తి చేసిన వారికి 2000 రూపాయల చొప్పున ఉపకారవేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు వారి క్లాసు లేదా కోర్సులలో మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయబడతారు. ఎంపిక అయిన అభ్యర్థులకు ఉపకారవేతనాలను సంబంధిత సహాయ కమీషనర్లు మేడే నాటికి లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తారని ఈ సందర్బంగా ఆయన పేర్కొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన స్టేషన్ ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్‌గడ్ ప్రతినిధి, జనవరి 16,(తరంగాలు):**
మండల కేంద్రం గుర్రం సతీష్ తల్లి గుర్రం పుషమ్మ మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్నిపరామర్శించిన స్టేషన్ ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య. వారితో పాటుగా అందుబాటులో ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## యన్ ఆర్ జి ఎస్ నిధులతో సి సి రోడ్డు నిర్మాణం



**మఠంపల్లి, జనవరి 16, తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో గల గుండ్లపల్లి గ్రామంలో రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నాలుగు లక్షల రూపాయల యన్ ఆర్ జి ఎస్ గ్రామంలో సి సి రోడ్డు పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కు పరామర్శ



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి16,తరంగాలు**
సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గం సర్వారం గ్రామానికి చెందిన మన తెలంగాణ దిన పత్రిక రూరల్ రిపోర్టర్ ఒగ్గు విశాఖ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసున్న జర్నలిస్తుల సంఘం నాయకులు దుగ్గి ఉషశ్రీ, క్రాంతి కుమార్, ధూళిపాళ శ్రీనివాస్, దేవిశెట్టి రాంమూర్తి పరామర్శించటం జరిగింది.

# మానుకోట ఆసుపత్రికి మహర్దశ







-పేద ప్రజల ఆరోగ్య రక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
-మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్

**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 16,(తరంగాలు):**
పేద ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ అన్నారు.గురువారం మానుకోట పట్టణ కేంద్రంలో ఉన్న ఏరియా ఆసుపత్రీ లో ఎన్ సి డి హాస్పిటల్ మరియు10 పడకల ఉచిత డయాలసిస్ సెంటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్బంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో పేద ప్రజల ఆరోగ్య రక్షణ గాలి కి వదిలారన్నారు. నియంత పోకడలతో పేద ప్రజల ప్రాణాలు అంటే లెక్క చేయలేదు అని ఎమ్మెల్యే విమర్శించారు. రేవంత్ సర్కార్ ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకై ఉచిత వైద్య సేవలతో పాటు వారికి నాణ్యమైన చికిత్స అందజేయాలి అని కిడ్నీ సంభందిత వ్యాధితో బాధపడుతున్న పేద ప్రజల కోసం 10 పడకల డయాలసిస్ సెంటర్ నీ ప్రారంభించుకోవడం చాలా సంతోషకరం అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్సిడి హాస్పిటల్ ఏర్పాటుకు ప్రభుత్వం స్వీకారం చుట్టిందని అన్నారు.మానుకోట ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.దీనితో పాటు హాస్పిటల్ కి వచ్చే ప్రజల ఆరోగ్య విషయం లో లేదా వైద్య సేవల విషయంలో ఏ మాత్రం అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారనేని వేంకన్న,ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ శ్రీనివాస్, డయాలసిస్ ఇంచార్జ్ డాక్టర్ శ్రీనివాస్,కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ్ రెడ్డి,మహబూబాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ లోయ,వార్డు కౌన్సిలర్లు,డిసిసి ఉపాధ్యక్షులు,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు, మహబూబాబాద్ వివిధ మండల అధ్యక్షులు, డి ఎం అండ్ హెచ్ ఓ మరియు హాస్పిటల్ సిబ్బంది యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ.. చలో హైదరాబాద్

-మందకృష్ణ మాదిగ పిలుపు
-లక్ష డప్పులు వేయి గొంతుల పాటల సిడి ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రూపొందించిన పాటల సిడి ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,ఎస్సీ వర్గీకరణ ఆశాజ్యోతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేశారు. ఖమ్మం లోని మామిళ్లగూడెం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో ఉన్న ఎన్ 7 స్టూడియోస్ లో ఈ పాటల సిడి ని ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న తో కలిసి మంద కృష్ణ మాదిగ అట్ట హసంగా గురువారం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు... వేల గొంతు కుల కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో జరగబోతుందని,ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు, మేధావులు సబండవర్గాలు తరలిరాబోతున్నాయని తెలిపారు.ఎస్సీల న్యాయబద్ధమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7 న లక్షలదిగా హైదరాబాద్ తరలిరావాలని పిలుపునిచ్చారు.ఖమ్మంలోని ఎన్ 7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ ఆధ్వర్యంలో 20 పాటలతో సిడి ని రూపొందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న,గిద్దే గళం గిద్దె రామ నర్సయ్య, ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ,మ్యూజిక్ డైరెక్టర్ బొమ్మెర అరవింద్, వినయ్,బలరాం,దగ్గుపాటి రమా దేవి,సినిమాటిక్ శ్యామ్,సినిమా డైరెక్టర్ సాయి,సింగర్ అక్బర్,రచయిత కొమ్ము రవి,టెక్నీకల్ టీమ్ వాసు, కిరణ్,ప్రసాద్, శ్రావణ్,సందీప్,ముష్టికుంట్ల ప్రవీణ్, జాక్సన్ పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించాలి...

-బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ



**నర్సంపేట జనవరి 16 తరంగాలు:**
ఉపాధి హామీ పథకం కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 12,000 రూపాయలు ఇవ్వాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు ఆ పథకానికి తూట్లు పొడిచే విధంగా ఉపాధి హామీ పథకం కార్డు ఉన్న వారిలో కూడా భూమి ఉందా లేదా పనికి వెళ్తున్నారా లేదా అని కొర్రీలు పెట్టి 12000 ఎగ్గొట్టే ప్రయత్నం రేవంత్ సర్కార్ చేస్తున్నదని ధ్వజమెత్తారు. కొన్ని అనారోగ్య కారణాలవల్ల పనికి వెళ్లకుంటే వారు అనర్హులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఐదుగుంటలు ,10 గుంటలు, 20 గుంటలు భూమి ఉన్నవారు ఎలా అనర్హులుగా ప్రకటిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్ని ంచారు ఎలాంటి ఆశ్చర్యలు లేకుండా ఉపాధి హామీ పథకం కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి 12,000 ఇవ్వాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారావులు, మోతే జైపాల్ రెడ్డి, కోమడ్ల గోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చిక నరసయ్య, మోతే పద్మరాభ రెడ్డి, మోటూరి రవి, కొడారి రవి, భూక్య వీరన్న, కదారి కుమారస్వామి, జరుపుల వీరన్న, కందుల రాజిరెడ్డి, రవి, పత్రి కుమారస్వామి, చుండు ప్రశాంత్, తుత్తూరు రమేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

# కనుమ గ్యాంగ్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**కేసముద్రం, జనవరి 16( తరంగాలు)**
కేసముద్రం విలేజ్ గ్రామంలో బాల్య స్నేహితులంతా కలిసి 18 సభ్యులతో ఏర్పాటైన కనుమ గ్యాంగ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ముగ్గుల పోటిలు నిర్వహించారు. పోటీలో గెలిచిన మొదటి 10 మంది మహిళలకు పట్టు చీరలు, 6 కన్సోలేషన్ విజేతలకు చీరలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమానికి కనుమ గ్యాంగ్ ని ఆర్థికంగా, సలహాలు సూచనలతో సహకరించిన పెద్దలకు , ముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి రఘోత్తం రెడ్డి, సంకపల్లి జనార్దన్ రెడ్డి, కముటం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల అభినందించారు. కనుమ గ్యాంగ్ ఆధ్వర్యం లో గురువారం సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు పెట్టడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవాలనే సదుద్దేశం తో కనుమ గ్యాంగ్ ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించినందుకు , సభ్యులను, అధ్యక్షులు మాసాడి అశోక్ ను అభినందించారు. కనుమ గ్యాంగ్ అధ్యక్షులు మాట్లాడుతూ, ఈ




కార్యక్రమం 18 మంది సభ్యుల సహకారంతోనే విజయవంతం అయిందని, తనను నమ్మి అధ్యక్షుడి గా ఎన్నుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. గురువారం తమ కనుమ గ్యాంగ్ సభ్యులు కాటం సుజిత్ రెడ్డి తండ్రి కాటం యాకూబ్ రెడ్డి జ్ఞాపకార్థం, తన సోదరి నెలకుర్తి శ్వేత జ్ఞాపకార్థంగా విజేతలకు పట్టుచీరలు అందించారు. మరికొంత సభ్యులు వారికి చేతనైన సహాయం చేశారని సభ్యులను కొనియాడారు. అలాగే కార్యక్రమం కోసం వేదికగా శ్రీ వివేకవర్ధిని పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుపుటకు అనుమతించిన పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర యకాంతం గౌడ్, కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పెద్దలు ముదిరెడ్డి రఘోత్తం రెడ్డి, సంకపల్లి జనార్దన్, కముటం శ్రీనివాస్ కు రుణపడి ఉంటాం అన్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలనే స్ఫూర్తినిచ్చిన కేసముద్రం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. గ్రామ ప్రజల ఆనందం కొరకు ఒగ్గు కళాకారుల చే కథా కార్యక్రమం నిర్వహించారు. గ్రామములో వున్న అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని , యువకులు ఇటువంటి భక్తి కార్యక్రమాల తో పాటు, సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, చక్కగా చదువుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు.

# ఆకస్మిక తనిఖీ





**జఫర్గడ్ ప్రతినిధి జనవరి 16, (తరంగాలు):**
మండల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జనగాం జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ మాధురి కిరణ్ చంద్ర షా జఫర్ఘడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల్ స్పెషల్ ఆఫీసర్ డా.వై రాధాకిషన్ , ఆర్.డి.ఓ వెంకన్న ,ఎం ఎం.పీ.డీ.ఓ సుమన్ తో సమావేశం అయినారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మికంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు గురించి రివ్యూ తీసుకోవడం జరిగింది. అలాగే ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వాహణుకు గల తగు ఏర్పాట్లు యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రణాళిక రూపొందిచుకోవాలి అని అదేశించినరు.ఈ కార్యక్రమం లో మండల్ పంచాయతీ రాజ్, ఆర్. ఐ అనిల్ బాబు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మండలం లోని గ్రామపంచాయతీల పరిశీలన కోసం వెళ్లడం జరిగింది.

# అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు

**-రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల**
**-100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
జనవరి 16 న బుధవారం రాత్రి ఖమ్మం పత్తి మార్కెట్లో జరిగిన అగ్ని ప్రమాద జరిగింది.ఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్,సీపీ లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు.మరలా మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని,దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు.ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని,10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు,ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని,మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని,త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా,ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని,మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని,రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు,రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా,ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు.నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్,పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని,దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఖమ్మం ప్రజలకు,రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కు స్వరూపం రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు ,సంబంధిత అధికారులు,రైతులు,ట్రేడర్లు,తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం రిలీఫ్ చెక్ అందజేత



**మఠంపల్లి, జనవరి 16,తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర మంత్రి , కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చోరువతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 56,000/- మంజూరు చేయించడం జరిగినది.మఠంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్ చేతులు మీదుగా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం జామ్లా తండ గ్రామపంచాయతీ కు చెందిన బానోతు భోజ్యా నాయక్ కి 56,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్ టి సెల్ మాజీ అధ్యక్షుడు నవీన్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీం, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్, మాజీ సర్పంచ్ రామారావు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రామ్,నాయక్ సోపావట్ సుమన్ నాయక్, సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ బానోతు నాగు నాయక్, చెన్నై పాలెం మాజీ ఉప సర్పంచ్ బాలకృష్ణ, నాగు నాయక్, ఉప సర్పంచ్ నాగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే కొత్త పెన్షన్ విడుదల చేయాలి

**ఎంసీపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**



**కేసముద్రం,జనవరి16(తరంగాలు):**
కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ముందు వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వము కొత్త పెన్షన్స్ నెలల తరబడి అర్హులైన వారందరినీ గుర్తించి ఇవ్వకపోవడాన్ని ఎం సిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలోప్లే కార్డ్స్ ప్రదర్శించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ అనేకమంది కొత్త పెన్షన్స్ నిమిత్తం దరఖాస్తు చేసుకొని ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వము కొత్త పెన్షన్స్ ఇస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారనికాలం గడుస్తున్నా గాని రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.ప్రభుత్వం దృష్టికి తేవడంలో భాగంగానే ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించినామని ఆయన తెలియజేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్స్ ఇవ్వాలని లేనియెడల వారందరిని కలుపుకొని గ్రామ గ్రామాన ఉద్యమాలు చేపడతామని ఆయన తెలియజేశారు.ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎసల్ల ఐలయ్య,రాజబోయిన యాకస్వామి,ఏర యాకయ్య,కంకల ఉప్పలయ్య,రాజబోయిన వెంకన్న,కంచరాముడు,ఎం సిపిఐయు నాయకులు బొల్లోజు రామ్మోహనచారి, ధారావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ పూట స్పెషల్ బస్సుల పేరిట టిజిఎస్ఆర్టీసీ బాదుడు

**-ఏకంగా 50% ఛార్జీలు పెంచిన టిజిఎస్ ఆర్టీసీ,చార్జీల పెంపుకు ప్రభుత్వం జీవో ఇచ్చింది అని చెప్తున్నారు అధికారులు అని అంటున్న ప్రయాణికులు**







**ఆలేరు ఆర్సీ, జనవరి 16(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సంక్రాంతి పండుగ సందర్భంగా స్పెషల్ బస్సుల పేరిట ఆర్టీసీ ప్రయాణికుల నుండి అధిక ఛార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గతంలో ఎక్స్ప్రెస్ కి ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం నుండి రాయగిరికి టిక్కెట్ సాదారణంగా ప్రయాణానికి రూ.40/- కానీ సంక్రాంతి పండుగ సందర్భంగా స్పెషల్ బస్సులు పేరిట ఇప్పుడు రూ.60/-తీసుకుంటున్నారు. ఆత్మకూరు(ఎం)నుండి ఉప్పల్ కి రూ.120/- అప్పుడు కానీ ఇప్పుడు రూ.180/- ఏకంగా 50% చార్జీలు పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురి చేయటం సరైన పద్ధతి కాదు అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజలు పండగ పూట ఇంటికి వచ్చి తిరిగి బ్రతుకుదేరువు కోసం హైదరాబాద్ ప్రయాణం చేద్దామంటే టిజిఎస్ ఆర్టీసి పెంచిన చార్జీలు చూసి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున అధిక చార్జీల పెంపును పునరాలోచించాలి అని ప్రయాణికులు ప్రభుత్వాన్నీ డిమాండ్ చేస్తున్నారు.

## ఒక ఫోన్ చేసిన వెంటనే మా సమస్యను పరిష్కరించిన ఎంపీ బలరాం నాయక్ కృతజ్ఞతలు

నైనాల గ్రామ రైతు దండంపల్లి సైదులు

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 16 (తరంగాలు)**
మహబూబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కు నెల్లికుదురు మండల రైతులు ప్రజలు రుణపడి ఉంటారని నైనాల గ్రామ రైతు దండంపల్లి సైదులు అన్నారు రైతుల వ్యవసాయం చేసుకునేందుకు నీరులేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ బలరాంనాయక్ రైతులు విన్నవించగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే రైతన్నను ఆదుకునేందుకు తక్షణమే కాలువ ద్వారా నీరు వదిలి రైతులు పంటలు పండించేందుకు సహకరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు దీంతో అధికారులు నీరు వదలడం పట్ల రైతులు హర్ష వ్యక్తం చేసారు అంతేకాకుండా రైతులకు ఏఆపద వచ్చినా ఏకష్టం వచ్చినా ఒక్క ఫోన్ చేస్తే వెంటనే మీ సమస్యలు మా సమస్యగా భావించి సమస్య పరిష్కార దిశగా వెళ్తానని చెప్పిన మాట ప్రకారం బలరాంనాయక్ ఆవిధంగానే ఫోన్ చేసి మా సమస్య పరిష్కరిస్తున్నాడని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అంతటి మంచి గొప్ప వ్యక్తికి రాబోయే రోజుల్లో మళ్లీ గెలిపించుకొని కేంద్ర మంత్రులుగా చూసుకుంటామన్నారు. ఎంపీ బలరాం నాయక్ వల్లనే ఈఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు వస్తుందని ఇక రైతులు పంటలు పండించుకునేందుకు నీరు సమృద్ధిగా ఉంటుందని దీంతో కుటుంబాలు బ్రతుకుతెరువుకు అనుకూలంగా ఉంటుందన్నారు.

## ఘనంగా నీలం దుర్గేష్ పుట్టినరోజు వేడుకలు



**కేసముద్రం, జనవరి 16, (తరంగాలు)**
కేసముద్రం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్ సుహాసిని ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ ,ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మార్కెట్ మాజీ డైరెక్టర్ హరీష్ నాయక్ , బిఆర్ఎస్ మండల నాయకులు కొమ్ము రాహుల్ , తారసింగ్, రాము , శ్రీధర్ , వినయ్ రెడ్డి , మరియు తదితరులు హాజరయ్యారు.

## రైతు భరోసా,ఇందిరమ్మ గృహాలు,రేషన్ కార్డు సర్వేలను పరిశీలించిన అధికారులు

-తాహశీల్దార్ దామోదర్,వ్యవసాయ అధికారి వెంకన్న,





**కేసముద్రం, జనవరి 16, (తరంగాలు)**
కేసముద్రం మండలంలో, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ అమలులో భాగంగా, సాగుకు యోగ్యం కానీ భూముల సర్వేలో భాగంగా, ఈరోజు, మండలంలోని, అన్నారం, ధర్మారం తండా, పెదమూరి తాండ, బెరువాడ ధనసరి, కోరుకొండ పల్లి, అర్పణ పల్లి, గ్రామాలలో, ఆయా టీముల ఆధ్వర్యంలో, సర్వే నిర్వహించడం జరిగింది, అందులో భాగంగా, ధరసరి, అర్పణ పల్లి గ్రామాలలో,తాహశీల్దార్ దామోదర్, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న, సందర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మండలంలోని, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయా గ్రామాన పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వీరతెలంగాణ సాయుధ పోరాటయోధులు కామ్రేడ్ మచ్చా వీరయ్య,కామ్రేడ్ వెలగపూడి కృష్ణమూర్తి వర్ధంతి సభ

**పాలేరు ఆర్సీ. 16జనవరి(తరంగాలు)**
నెహ్రూ సైన్యాలకు ఒక ద్రోహి అందించిన సమాచారం మేరకు 1948 సంవత్సరం జనవరి 17వ తేదీన నేలకొండపల్లి మండలం మోర్లబండ వాగు వద్ద కామ్రేడ్ మచ్చా వీరయ్య, కామ్రేడ్ వెలగపూడి కృష్ణమూర్తిని అతి కిరాతకంగా కాల్చి చంపారు. ఆ అమర జీవుల వర్ధంతి. సందర్భంగా 17వ తేదీ శుక్రవారం సాయంత్రం

# ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు గుర్తింపు పారదర్శకంగా ఉండాలి.

-క్షేత్ర స్థాయి పర్యటన లో సాగు చేయని భూములని జాగ్రత్తగా గుర్తించాలి.
-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి 16,తరంగాలు**
జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం హుజూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై ఆర్ డి ఓ శ్రీనివాస్ లు తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు లబ్ధిదారుల గుర్తింపు ని క్షేత్ర స్థాయి పర్యటనలో అర్బన్ లో మున్సిపల్ కమిషనర్, రూరల్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు. అంతకుముందు హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామం లో జరుగుతున్న సేద్యం చేయని భూముల సర్వే ని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. సాగు చేయని భూముల గుర్తింపు విషయం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే పై అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. సాగు చేయని భూములని గుర్తించి అట్టి పట్టాదారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సూపరిటీడెంట్ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

- ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు వేల గొంతుల సభకు ప్రతి మాదిగ సంకకు డప్పేసుకొని తరలి రావాలి
- జనవరి 27 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాబోయే జిల్లా స్థాయి డప్పు ప్రదర్శనను జయప్రదం చేయండి
- ఎమ్మార్పియస్ నేతలు నల్ల చంద్ర స్వామి మాదిగ,మంద శంకర్ మాదిగలు





**ఆలేరు ఆర్సీ, జనవరి 16(తరంగాలు):**
ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని తుర్కపల్లి మండలం వెంకటపూర్ గ్రామంలో మరియు బొమ్మలరామారం మండల కేంద్రంలో గురువారం రోజు ఎమ్మార్పిఎస్ - ఎంఎస్పీ ఆధ్వర్యంలో గ్రామ మాదిగ యువత పెద్దలతో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది.లక్ష డప్పులు వేల గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకొని మాదిగల శక్తిని ఈ ప్రపంచానికి చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది. నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు పల్లెపాటి చంద్రహాస్ మాదిగ, కళానేతల సంఘం నియోజకవర్గం అధ్యక్షులు జెర్రిపోతుల కరుణాకర్ మాదిగ, పల్లెపాటి బాలనర్సింహా మాదిగ, మైలారం మల్లేష్ మాదిగ, ఎర్ర బిక్షపతి మాదిగ, పల్లెపాటి మైసయ్య మాదిగ, పల్లెపాటి పెద్ద పోచయ్య మాదిగ, జంగా యాదగిరి మాదిగ,మునిగే నాగరాజ్ మాదిగ, గడ్డం నీలాద్రి మాదిగ, పల్లెపాటి కరుణాకర్ మాదిగ, వేముల మధు మాదిగ, సిందెకి మహేష్ మాదిగ,అనంపట్ల కలకర్ మాదిగ,పల్లెపాటి వంశీ మాదిగ, వేముల నరేష్ మాదిగ,పల్లెపాటి మనోహర్ మాదిగ, వేముల వెంకటేష్ మాదిగ, ఎర్ర విజయ్ మాదిగ,పల్లెపాటి సాయి ప్రసాద్ మాదిగ,వేముల అమరేందర్ మాదిగ, పల్లెపాటి పండు మాదిగ, గడ్డం నీలాద్రి చిందు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు గుంటి పురుషోత్తం అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందచేత

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 16(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం దతప్పగూడెం గ్రామానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్ తండ్రి పురుషోత్తం గత రాత్రి గుండె పోటుతో ఆకస్మికంగా మరణించారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం కల్పించి తక్షణమే అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం, మోత్కూర్ మండల అధ్యక్షులు మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి , మాజీ మోత్కూర్ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, గొర్ల నరేందర్, కంచర్ల మంజుల సోమిరెడ్డి, బూత్ అధ్యక్షులు ముక్కామల గణేష్, తీగల శ్రీధర్ గౌడ్, ముక్కామల మహేష్, కందికట్ల అజయ్, నల్లబోలు వెంకటేష్ , వల్లపు మల్లేష్ యాదవ్, కడమంచి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీకాంత్ కుటుంబానికి కెహేచ్చ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 16(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు కొండ శ్రీకాంత్ ఆటో డ్రైవర్ గా పని చేస్తూ ఊరి నుండి హైదరాబాద్ వెళ్తూ రోడ్డు మార్గంలో ఆటో బోల్తా పడి మృతి చెందడం చేతికి అందివచ్చిన కొడుకును కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతున్న తండ్రి దుఃఖ సాగరంలో మునిగిన తల్లిని పరామర్శించిన తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి మరియు బిఆరెస్ పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి కెహేచ్ఛఆర్ ఫౌండేషన్ తరపున 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, నాయకులు సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, నాతి స్వామి,నాతి రాజు, గర్దాసు లింగయ్య, కొండపల్లి అబ్బ సాయిలు, యాస సురేందర్ రెడ్డి, గట్టు శంకర్, పాశం శేఖర్ రెడ్డి, యాస మహేందర్ రెడ్డి, బూడిది స్వామి, మజ్జిగ మల్లయ్య, రాంబాబు, బూడిది వెంకన్న, యాస కొండల్ రెడ్డి, లోడి నాగరాజు, బోడిగే శేఖర్, లోడి ప్రదీప్, కోల ఆదిలక్ష్మి, పారుపల్లి రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# కూసుమంచి మండలంలో "రైతు భరోసా" సర్వే ప్రారంభం..

**-సాగేతర భూములను తనిఖీ చేసిన కూసుమంచి తహసీల్దార్ కరుణశ్రీ..**



**పాలేరు ఆర్సీ.16జనవరి (తరంగాలు)**
భూమి సాగు చేసే రైతులకు పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు. రైతు భరోసా పథకంలో భాగంగా ప్రభుత్వాదేశాల మేరకు చేపట్టిన భూ సర్వే కార్యక్రమాన్ని గురువారం కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ ప్రారంభించారు. మండలానికి నోడల్ అధికారిగా ఉన్న తహసీల్దార్ కరుణశ్రీ కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సాగేతర భూములను సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి తనిఖీ చేశారు. గ్రామంలో రహదారి పక్కనే ఉన్న రైస్ మిల్, వెంచర్లు, సిమెంట్ పైప్ ల పరిశ్రమలు, జిన్నింగ్ మిల్, కోళ్ళ పామ్స్ తదితర భూములను తహసీల్దార్ , రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీ రాజ్ శాఖా ఉద్యోగులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఆ భూములను పరిశీలించారు. భూముల యజమానులతో మాట్లాడారు. ఆన్ లైన్ లో సర్వే వివరాలను పరిశీలించారు. రెవెన్యూ గ్రామంలో ఉన్న భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్వే చేయాలని, సర్వే పారదర్శకంగా చేయాలని ఉద్యోగులకు తహసీల్దార్ సూచించారు. కచ్చితంగా రైతులు సాగు చేస్తున్న భూమికి, ఈ ఏడాది సాగు చేయని భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గుట్టలు, వెంచర్లు, పరిశ్రమలు కల్గిన భూములకు రైతు భరోసా ఇవ్వోద్దనే ఆలోచనతో ప్రభుత్వం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో సర్వే చేయాలని ఆదేశించినట్లు తహసిల్దార్ కరుణశ్రీ తెలిపారు. అందుకే రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీ రాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి సర్వే చేయాలని సూచించారు. కచ్చితమైన క్షేత్ర స్థాయి సందర్శనతో కూడిన సర్వే చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హత లేకుండా భూములకు రైతు భరోసా ఇవ్వోద్దని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సర్వేయర్ నందిలాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, బెజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న భూక్య సురేష్ నాయక్

**-గిరిజన కుటుంబంలో పుట్టిన ముగ్గురు విద్యా కుసుమాలకు రూ.30 వేల ఆర్థిక సాయం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం రూరల్ మండలం,వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ తన దాతృత్వ హృదయాన్ని మరోసారి చాటుకున్నాడు.తను చేస్తున్న సేవలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రఘునాధపాలెం మండలం,రాములు తండకు చెందిన ఓ నిరుపేద గిరిజన కుటుంబం తమ పిల్లల విద్యకు సహాయం చేయాలని స్వయంగా కలిసి ఈనెల 12న కోరారు.ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం గురువారం రోజున వారి ఇంటి వద్దకు వెళ్లి రూ.30 వేలు సహాయం చేసి తన దాతృత్వ హృదయాన్ని చాటుకున్నాడు.కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీలో ఎంటెక్ ఫైనల్ ఇయర్ చదువుకుంటున్న వారి పెద్ద కుమార్తె సుప్రియ,డిగ్రీ పూర్తి చేసి యూనివర్సిటీలో క్యాట్ కోచింగ్ తీసుకుంటున్న రెండో కుమార్తె ప్రియ,ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్ లో బీకాం హానర్స్ సెకండ్ ఇయర్ చదువుతున్న కుమారుడు ఈశ్వర్ కు రూ.10వేలు చొప్పున ఒక్కొక్కరికి ఇచ్చాడు.తాము కోరిన సహాయం మేరకు ఆర్థిక సాయం చేసిన సురేష్ నాయక్ కు ఆ గిరిజన కుటుంబం,తండవాసులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సురేష్ నాయక్ చేస్తున్న సేవలను కాంగ్రెస్ నాయకులు సైతం అభినందించారు. ఓ పక్క రాజకీయాల్లో తన సేవలను అందిస్తూనే మానవతా దృక్పథంతో దాతృత్వాలు చేస్తుండడం పై పలువురు మానవతావాదులు శభాష్ సురేష్ అంటూ కొని యాడుతున్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, రఘున్నాథపాలెం మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడ మోతిలాల్ నాయక్ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ కోటేష్ నాయక్, రఘున్నాధపాలెం మండల నాయకులు చంద్రం రిటైర్డ్ ఏఎస్ఐ, బోడ తావుర్య నాయక్ రిటైర్డ్ ఏఎస్ఐ,బానోతు తావూరియా నాయక్, బోడ లక్పతి, మల్లెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండి వెంకన్న,రఘునాథపాలెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నయ్య నాయక్,కళ్లెం శేష్ రెడ్డి, వెంకట్,సత్తార్, రాములు, తండా గ్రామ అధ్యక్షులు భానోత్ వెంకట్రాం నాయక్ పాల్గొన్నారు.

# దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించే తీరుతా...

**-ప్రతి కాలని అభివృద్ధికి అన్ని రకాల సహకారాలు కల్పిస్తాం..**
**-పనులను అసంపూర్తిగా ఉంచితే అధికారులను,కాంట్రాక్టర్లను ఉపేక్షించేది లేదు...**
**-కడిపికొండ బ్రిడ్జి అధికారులతో కలిసి పర్యవేక్షించిన ఎమ్మెల్యే నాయిని...**



**హన్మకొండ ప్రతినిధి జనవరి 16 (తరంగాలు)**
నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించే తీరుతానని,ప్రతి కాలని అభివృద్ధికి అన్ని రకాల సహకారాలు కల్పిస్తానని,పనులను అసంపూర్తిగా ఉంచితే అధికారులను,కాంట్రాక్టర్లను ఉపేక్షించేది లేదు అని అధికారులతో కలిసి కడిపికొండ బ్రిడ్జి పర్యవేక్షనలో ఎమ్మెల్యే నాయిని అన్నారు.ప్రజల మౌళిక వసతులు,అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు అలసత్వం వహిస్తే సాహించేది లేదని, ప్రతి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా తొడ్పాటు అందిస్తానని వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం రోజున అధికారులతో కలిసి ఖాజిపేటలోని కడిపికొండ బ్రిడ్జి పరిశీలించారు.చాలా ఏళ్లుగా నిర్మాణం జరిగిన బ్రిడ్జ్ మరమ్మత్తులకు కావాల్సిన ప్రణాళికలను అధికారులు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను కోరారు. మంజూరు చేసిన పనులపై కాంట్రాక్టర్లు అలసత్వం వహించడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. కాజిపేట లో ఉన్న అన్ని డివిజన్ లపై ప్రత్యేక దృష్టి ఉంటుందని అన్నారు.రానున్న రోజుల్లో బస్తీ బాట ద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు సయ్యద్ విజయ్ శ్రీ, మాజీ కార్పొరేటర్లు అబుబకర్,సుంచు అశోక్,గుంటి కుమారస్వామి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్, డివిజన్ అధ్యక్షులు అస్గర్,నాయకులు సీరిల్ లారెన్స్, మానస మధు, పసునూరి మనోహర్,ఇప్ప శ్రీకాంత్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్,బుర్ర బాబు రావు,బిలాల్,విజయ్,శ్రీను,దువ్వ రాజు అధికారులు ఆర్ డి ఓ రమేష్ రాథోడ్,ఎం ఆర్ ఓ భావ్ సింగ్,ఆర్ అండ్ బి ఈఈ సురేష్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు(గొల్లగట్టు) లింగమంతుల స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం



**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి 16,తరంగాలు**
పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయ కమిటి చైర్మన్ గా పోలేబొయిన నర్సయ్య యాదవ్‌లి వైస్ చైర్మన్ గా పోలేబొయిన నరేష్ పిళ్లే కమిటీ సభ్యులుగా కుర్ర సైదులు,వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్యలు దేవాలయం వద్ద గురువారం నాడు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తాజ్పూర్ గ్రామంలో 700 తడి పొడి చెత్త బుట్టలు అందచేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, జనవరి 16(తరంగాలు):**
యాదాద్రి జిల్లా భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పుర్ గ్రామంలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో యాదాద్రి భువనగిరి జిల్లా సీఈఓ ఎన్ శోభారాణి,యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డీఓ టి నాగి రెడ్డి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ ఎంపిడిఓ సిహెచ్ శ్రీనివాస్ ల చేతుల మీదుగా గ్రామ పరిశుభ్రత కోసం గ్రామ ప్రజలకు 700 తడి, పొడి చెత్త బుట్టల పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మరియు గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

## మండలంలోని ప్రతి గ్రామీణ వైద్యునికి అండగా ఉంటాం

**సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ బిఎల్ నారాయణ గౌడ్**



**ఆలేరు ఆర్సీ, జనవరి 16(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామీణ వైద్యునికి అండగా ఉంటామని అన్నారు . సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం బలోపేతానికి మండల కమిటీ సహకారంతో శక్తి వంచన లేకుండా నా వంతు కృషి చేస్తానని అన్నారు . ఇండ్లు లేని గ్రామీణ వైద్యులకు ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా మొదటి విడత ప్రాధాన్యత ఇచ్చి గ్రామీణ వైద్యులకు ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి విజ్ఞప్తి చేశారు .

## స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్.



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 16 (తరంగాలు)**
ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన నాయకుడు, అజాత శత్రువు, ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ వారితో పాటు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కర్ ఉన్నారు...

## సంక్రాంతి సందర్భంగా సాయి నందు మెడికల్ స్టోర్ ప్రారంభం



**ఆలేరు ఆర్సీ, జనవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం దగ్గరలో సాయి నందు మెడికల్ స్టోర్ సంక్రాంతి పండుగ పర్వదిన శుభ సందర్భంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా సాయి నందు మెడికల్ స్టోర్ యజమాని వంగ సంధ్య శ్రీనివాస్ మాట్లాడుతూ మా శ్రేయోభిలాషులుకు , బంధు మిత్రులకు , కస్టమర్లకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . మా మెడికల్ షాప్ నందు అన్ని రకాల మందులు దొరుకుతాయని అన్నారు . మా వద్దకు వచ్చే కష్టమర్లకి డిస్కౌంట్ ధరలో మందులు అమ్ముతామని 24 గంటలు సర్వీస్ అందుబాటులో ఉంటుంది అని అన్నారు . సాయి నందు మెడికల్ స్టోర్ ప్రారంభించిన శుభ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , మండల గౌరవ అధ్యక్షులు అలెపు ప్రసాద్ , మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్ , మండల ప్రచార కార్యదర్శులు గుర్రం మల్లేష్ , మస్కు నరేందర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు .

## కులమతాలకతీతంగా జరిపే పండుగే సంక్రాంతి

-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల

-బుధవారం రాత్రి కొత్వాల ఇంటి వద్ద సంక్రాంతి వేడుకలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** పాత పాల్వంచలోని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఇంటి వద్ద పాల్వంచ ప్రజలు సంక్రాంతి సంబురాలు జరిపారు.భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా బుధవారం అర్ధరాత్రి కొత్వాల ఇంటి వద్ద కనుమ వేడుకలు నిర్వహించారు.స్వీట్లు పంచి,బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి మస్తాన్ ఖురేషి ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువా,పులా దండలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, మత సామరస్యాన్ని చాటారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మైనారిటీ నాయకులు మతాలకతీతంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, వేడుకల్లో పాల్గొనడం మత సామరస్యాన్ని చాటుతుందన్నారు.సంక్రాంతి పండుగ ప్రజలందరినీ భోగభాగ్యాలతో,కొత్త వెలుగులు నింపాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమాల్లో ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి అఖిమ్ ఖురేషి,ఎండి నాయక్ ఖురేషి,ఎండి అబ్దుల్ నబీ,ఎం డి.సాజిత్, కుక్కలా రవి,జస్వంత్,తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రూపాయల బాండు అందజేత "మేనేజర్ షేక్ మున్నా"



**పాలేరు ఆర్సీ.16జనవరి(తరంగాలు)** తిరుమలాయపాలెం మండల పరిధిలోని రఘునాధపాలెం గ్రామానికి చెందిన అంగడి నాగమణికి, రెండు లక్షల రూపాయల బాండును అందజేశారు. వివరాల్లోకి వెళితే అంగడి నాగమణి గ్రామీణ బ్యాంకులో గత సంవత్సరం ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం క్రింద 436/- రూపాయలు ఇన్సూరెన్స్ చేయగా ఆమె కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది .ఆమె ఇన్సూరెన్స్ కు సంబంధించిన రెండు లక్షల రూపాయలను కుమారుడు అంగడి కార్తీక్ కు బ్యాంకు సిబ్బందితో కలిసి బాండును అందజేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు లోని ఖాతాదారులందరూ ఇన్సూరెన్స్ లు చేయించు కుంటే కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని గ్రామీణ బ్యాంక్ మేనేజర్ షేక్ మున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో (సిసి) దేవ సుందరం కామల్ల లలిత (వివోఏ) కొప్పెర రాంబాబు, కలకొండ ధనరాజు, తదితరులు పాల్గొన్నారు..

## మున్సిపల్ కార్మికులకు నెలనెలా జీతాలు ఇవ్వాలి.

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 16 (తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీఖున వేతనాలు అందించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి బిళ్ళ కంటి సూర్యం లు అన్నారు. జనవరి 19న మహబూబాబాద్ లో జరుగు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అడ్డా మీద కార్మికులను ఉద్దేశించి వారు ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నామని గొప్పగా చెప్పుకోవటం కాదు మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు కాదు అని వారు ప్రశ్నించారు. పట్టణాలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడటానికి మురికి కాలువలు తీస్తూ జీవితాలను త్యాగం చేస్తున్న మున్సిపల్ కార్మికుల వెతలు కష్టాలు తీరవా అని వారు అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను పొగడ్తలతో ముంచి సన్మానాలు చేసి చేతులు దులుపుకోకుండా కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును నేటికీ 9 సంవత్సరాలు గడుస్తున్న ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మున్సిపాలిటీల నుండి జనవరి 19న జరిగే రాష్ట్ర మహాసభలకు ఎంపిక చేసిన ప్రతినిధులు రానున్నారని వారు తెలిపారు. ఈ మహాసభల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను తీసుకోనున్నారని వారు ప్రకటించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఈ మహాసభలను ప్రారంభించనున్నారని టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న తదితరులు ఈ మహాసభలలో సందేశాలు ఇవ్వనున్నారని వారు తెలిపారు. అనంతరం రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ముంజంపల్లి వీరన్న తోపాటు వెంకన్న మధు సూరి సుభాష్ శ్రీను మహేందర్ లక్ష్మీ రాణి సుజాత, వెంకటమ్మ,సరిత తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

-కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్




**హన్మకొండ ప్రతినిధి జనవరి 16 (తరంగాలు)** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్) హనుమకొండ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యాలయం రామ్ నగర్ లో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది,ఈ సమావేశానికి హాజరైన మంద సంపత్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలోని ప్రతి దళిత కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన దళితులందరికీ పంచాలని అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ సంక్షేమ పథకాలు డైరీ ఫార్మ్,వాహనాలు,భూమి లేనటువంటి నిరుపేదలకు మూడెకరాల ప్రభుత్వ భూమి,పారిశ్రామిక రుణాలు, బ్యాంకు లింకేజీ లేనటువంటి రుణాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వాలని,విదేశీ విద్యా నిధి అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా రుణం మంజూరు చేయాలని,కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు 2020 సంవత్సరం నుండి ప్రోత్సాహకాలు అందించడం లేదు, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకపోవడం వలన వారికి ప్రోత్సాహకాలు అందగా వందలాదిమంది కులాంతర వివాహితులు తల్లిదండ్రుల ఆదరణ కరువై,ఇటు ప్రభుత్వాలు ఆదుకోకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కులాంతర వివాహితులకు నిధులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని అన్నారు.ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేస్తున్నటువంటి ప్రభుత్వాలు ఎన్నికల తరువాత వారిని పట్టించుకోవడంలేదని ఆ విధంగా సమాజంలో అంతరాలు మరింత పెరిగిపోతున్నాయని, రెక్కల కష్టం మీద ఆధారపడి బ్రతికే దళితులు ఆర్థికంగా వెనుకబడి సామాజిక అ నిచివేతకు గురవుతున్నారని, విద్యా వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో వారు సంపాదించిన దాంట్లో సగం వాటికే ఖర్చవుతుందని,దీనికి తోడు పెరిగిన నిత్యావసరాల ధరలతో దినదిన గండంగా బ్రతుకుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దళితుల అభివృద్ధి కోసం బడ్జెట్ విడుదల చేసి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అన్ని రకాల రుణాలు,ప్రతి దళిత కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని లేనిచో రాబోవు కాలంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దళితుల అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు,ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శి మూడుసు నారాయణ,మంద మల్లేశం పాల్గొన్నారు,

## పెద్దితోనే నర్సంపేట అభివృద్ధి



-ఆర్ఎస్ఎస్ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి

**నర్సంపేట జనవరి 16 తరంగాలు:** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హయాంలోనే నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయడి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నాగలి వెంకటనారాయణ అధ్యక్షతన పట్టణ వార్డు అధ్యక్షుల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా నర్సంపేటకు మెడికల్ కళాశాల జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతా అభివృద్ధికి కృషి చేశాడని పాకాలకు రంగయ్య చెరువుకు మాదన్నపేట చెరువుకు గోదావరి నీళ్లు తీసుకువచ్చి నర్సంపేట నియోజకవర్గం లో గొలుసుకట్టు చెరువులు ఉగాది రోజున కూడా మతాలు పడుతున్నాయి అంటే అది పెద్ది చేసిన కృషి వళ్ళనే సాధ్యమైందని అన్నారు. నియోజకవర్గంలో పెద్ది కృషి వల్లనే రెండు పంటలు పండుతున్నాయని గుర్తు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల ముందు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో టఫ్ అండ్ కో నిధుల నుండి 40 కోట్ల రూపాయలు టఫ్ అండ్ కో నిధులనుండి పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయాలని వివక్ష చూపకుండా పెద్ది ఆశిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మట్టి నిధుల పట్ల పక్షపాత ధోరణి వ్యవహరిస్తూ పట్టణంలో కొన్ని వార్డుల్లో మాత్రమే పనులు చేపిస్తున్నారని ఒకటవ వార్డు నుండి తొమ్మిదవ వార్డుకు కేటాయించిన సుమారు 16 కోట్ల విలువ గల పనులను రద్దుచేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన సొంత ఎజెండా వ్యక్తిగత స్వార్థం కోసం అట్టి పనులను డైవర్ట్ చేయడం సరికాదని దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళడానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుంటే ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోని యువరాజు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు రుద్ర మల్లీశ్వరి ఓం ప్రకాష్, నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎండి పాషా, రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి, గందె పద్మ చంద్రమౌళి, దేవోజు తిరుమల సదానందం, రామ సాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, బాణాల ఇందిరా రాంబాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, నాగిరెడ్డి, సాలన్న, దుగ్యాల రాజు, దొంగల సురేష్, పెరుమాండ్ల ప్రభాకర్ రెడ్డి, కోటి, ఆబోతు రాజు యాదవ్, నాయిని వేణు, నరేందర్, రచ్చ రఘు, సాంబయ్య, రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, పెరుమాండ్ల రవి, బండి ప్రవీణ్, మేడిద శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్ల నిర్మాణకు భూమి పూజ చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్





**మహబూబాబాద్ బ్యూరో జనవరి 16 (తరంగాలు)**
మున్సిపల్ పరిధిలోని 30వ వార్డ్ లో సీడీఎఫ్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిధిగా హాజరై భూమి పూజ చేశారు 24వ వార్డ్ లో సిడిఫ్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిధిగా హాజరై భూమి పూజ చేశారు 6వ వార్డ్ బేతోల్ లో సిడిఫ్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిధిగా హాజరై భూమి



పూజ చేశారు పార్టీలకు అతీతంగా గ్రామ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు,ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్ష్మని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు,నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదతరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామిని దర్శించుకున్న





## -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**చెన్నారావుపేట,జనవరి 16, తరంగాలు:**
చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త రెడ్డి లను ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుందరయ్య వారి ఎమ్మెల్యే వారి కుమారుడు యువ నేత రెడ్డి కి ఉత్సవ కమిటీ సభ్యులు స్వామీజీ కండువా కప్పి వేదమంత్రాలతో అందరినీ ఆశీర్వదించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు నర్సంపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని పాడిపంటలు అభివృద్ధి చెందాలని ఆర్థిక అభివృద్ధి జరగాలని చెన్నకేశవ



స్వామికి మొక్కలు చెల్లించి కోరికలను కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన టిపిపిసి సభ్యులు నర్సంపేట పెండెం రామానంద్, నెక్కొండ టి పి పి సి రంజిత్ రెడ్డి,చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ మండల యువ నాయకుడు వట్టే .శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు వట్టే తిరుపతి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

**వర్ధన్నపేట,16జనవరి,తరంగాలు :**
నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేయనున్నట్లు అదనపు కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు (కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా)సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ సంధ్యారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లాడారు.ఇల్లు ఉందా,వ్యవసాయ భూమి ఉందా,ఏం పని చేస్తారు రేషన్ కార్డు ఉందా అని పలు వివరాలు అడిగి



తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలుకు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ సాగర్,మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్,వార్డు అధికారులు శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**హన్మకొండ ప్రతినిధి జనవరి 16 (తరంగాలు)**
ఎంజీఎం ఆసుపత్రి లో నాలుగవ తరగతి కేంద్ర సంఘం సహా అధ్యక్షులు దాస్య నాయక్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంజీఎం సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఎంజీఎం ఆసుపత్రిలో నాలుగవ తరగతి ఉద్యోగులు చేస్తున్న సేవల వలన పేషెంట్లు సకాలంలో వైద్య సేవలు పొందుతున్నారు అని తెలిపారు అదేవిదంగా నాలుగవ తరగతి ఉద్యోగులు ఎంజీఎం కు వచ్చే పేద ప్రజలకు మానవీయ కోణంలో సహాయం చేయాలని కోరారు క్లాస్ ఫోర్త్ రాష్ట్ర సహా అధ్యక్షులు ఎల్ దాస్య నాయక్ మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సూపరిండెంట్ కృషి చేయాలని కోరారు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ జిల్లాలోని అందరు ఉద్యోగులు కలిసి మెలిసి ఉండి తమ సమస్యల తో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కూడ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏడి ఎండి ఇస్మాయిల్ తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాంబయ్య,భానుప్రకాష్,మల్లేశం, టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాదే వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం,సిటీ అధ్యక్షులు శంకేశి రాజేష్,జిల్లా బాధ్యులు దుర్గారావు, సత్యనారాయణ,వంశిదర్ బాబు, నాగేశ్వరావు,కిషన్,క్లాస్ ఫోర్త్ సంఘం జిల్లా బాధ్యులు లక్ష్మీకాంతం, విజయ్,మనిల, శ్రీకాంత్,సంతోష్,రమణ,అజయ్,రాజేంద్ర ప్రసాద్,మురళి,మదు తదితరులు పాల్గోన్నారు

# మాదిగలకు అండగా ఉంటానన్న ముఖ్యమంత్రి

## -డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**న్యూఢిల్లీ జనవరి 16 తరంగాలు)**
ముఖ్యమంత్రి మాదిగలకు అండగా ఉంటానని చెప్పారని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలోని ఇందిరా పర్యావరన్ భవన్లో తెలంగాణలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం గురించి కేంద్ర మంత్రులను కలిసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు కొండ సురేఖ,పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వెంటనే,జనాభా దామాషా ప్రకారం వర్గీకరణకు అనుకూలమని నిండు అసెంబ్లీ లో చెప్పినారని,ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. కాని కొందరు బిజెపి నాయకులు,కొందరు బిజెపితో పొత్తు పెట్టుకున్న నాయకులు,కొందరు కనబడకుండా బీజేపీ తో రాయబారాలు నడిపే నాయకులు,కొందరు బీజేపీ మనువాద తొత్తులు వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ పార్టీ పైన,రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాదిగ తీవ్రంగా హెచ్చరించారు.మాదిగలకు అన్ని రకాలుగా తోడుంటానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా పోలీట్ బ్యూరో చైర్మన్ రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కొమ్ముల బాబు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపూసపల్లి,యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి కబడ్డీ పోటీలు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు



**కేసముద్రం, జనవరి 16, (తరంగాలు)**
కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. కబడ్డీ పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించగా కబడ్డీ ట్రోఫీ విజేతగా గాంధీనగర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతిగా తాళ్లపూసపల్లికి చెందిన అబీ టీం గెలుపొందింది. కాగా మొదటి బహుమతి రూ.10వేల నగదును ఎస్కేఎస్ అకాడమీ అధినేత బలవంతుల సాయిరాజ్ అందజేశారు. ద్వితీయ బహుమతి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బండి శ్రీను రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు గొర్రె వెంకన్న, మొగులగాని సుధాకర్, రాచర్ల రాములు, కాలేరు వెంకన్న, గాండ్ల వెంకన్న , యూత్ కమిటీ సభ్యులు వల్లాల రాజేందర్, వల్లాల శ్రావణ్, వంగ సురేందర్, మెంచు మునేష్, వంశీ, శీలం సుబాష్, నరేష్, వేణు, మనోజ్, సాయి, రాహల్ పాల్గొన్నారు.

# బాధ్యత మరిచిన కసాయి కొడుకు

**-కనిపెంచిన తండ్రినే కాదుపొమ్మన్న కొడుకు**
**-అల్లారు ముద్దుగా పెంచిన తండ్రినే కొడుకు ఇంటి నుండి గెంటేసిన వైనం**
**-ఆస్తి మొత్తం కాజేసి చెప్పినట్టు వినకపోతే చంపేస్తానని బెదిరింపులు**
**-తీవ్ర వేదనతో పోలీసులను ఆశ్రయించిన వృద్ధుడు**
**-వర్ధన్నపేట మండలంలోని దొడ్లగడ్డలో ఘటన**



**వర్ధన్నపేట,16జనవరి,తరంగాలు :** కనిపెంచిన కన్న తండ్రిని ప్రబుద్ధుడు ఇప్పుడు కాదంటున్నాడు.తల్లి నవమాసాలు మోసి పెంచితే తండ్రి పెరిగి పెద్ద అయి ప్రయోజకుడు అయ్యే వరకు తన భుజస్కందాలపై పెట్టుకుని ముందుకు నడిపిస్తారు.అలాంటి తండ్రిని ఆస్తి మొత్తం కాజేసిన తర్వాత తన బాగోగులు చూడనంటూ ఇంట్లో నుండి బయటకు వెళ్లగొట్టాడు. చివరకు తన నానమ్మ మృతి చెందగా అంత్యక్రియలు చేసేందుకు కూడా తండ్రిని ఇంట్లోకి రానివ్వకుండా తన కర్కశత్వాన్ని చూపి ఇంటి ముందు నుండే కార్యక్రమాలను చేసుకుని వెళ్లాలని బెదిరింపు చర్యలకు పాల్పడ్డాడు.దీంతో చేసేదేమీ లేక మూడు సంవత్సరాలు క్షోభను అనుభవించి ప్రస్తుతం ఆ వృద్ధుడు పోలీసులను ఆశ్రయించాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట శివారు దొడ్లగడ్డ గ్రామానికి చెందిన గుజ్జుల రాజిరెడ్డి అనే వృద్ధుడు తన కుమారుడు గుజ్జుల వినయ్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.బాధితుడు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మన్నపేట శివారు దొడ్లగడ్డ గ్రామానికి చెందిన రాజిరెడ్డి 33 సంవత్సరాల క్రితం మైలారం గ్రామానికి చెందిన సుజాతను వివాహం చేసుకున్నాడు. వారిరువురి దాంపత్య జీవితంలో ఓ కుమార్తె,కుమారుడు వినయ్ రెడ్డి జన్మించారు.అనంతరం ఐదు సంవత్సరాల తర్వాత రాజిరెడ్డి అదే గ్రామానికి చెందిన మరో మహిళను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.ఈ ప్రేమ వివాహం సైతం మొదటి భార్య సుజాతను ఒప్పించే పెళ్లి చేసుకుని దాదాపు అందరూ కలిసి 25 సంవత్సరాల పాటు ఒకే ఇంట్లో సంసార జీవితాన్ని గడిపారు.రెండో వివాహం చేసుకున్న యశోదకు సైతం ఓ కుమార్తె జన్మించింది.ఈ రకంగా అందరు అన్యోన్యంగా ఉంటూ పిల్లలు పెరిగి పెద్దయ్యే వరకు ఎంతో ఆనందంగా ఉన్నారు.కానీ వినయ్ రెడ్డి పెరిగి పెద్దయ్యాక తన తండ్రి పట్ల కర్కషత్వాన్ని ప్రదర్శించాడు.రాజిరెడ్డికి తన తాతల కాలం నుండి వస్తున్న దాదాపు 15 ఎకరాల భూమిని కాజేయాలని తన తల్లి సుజాతతో కలిసి పక్కా ప్లాన్ రచించాడు వినయ్ రెడ్డి.ఈ మేరకు పెద్ద కుమార్తె శ్రావణి పెండ్లి పూర్తయిన తర్వాత తండ్రిని బెదిరించి చంపేస్తానని చెప్పి,చెప్పినట్టు వినకపోతే చిన్న కుమార్తెను,చిన్న భార్యను సైతం చంపేస్తానని బెదిరించాడు. భూమి మొత్తం తన పేరిట చేయాలని వేధింపులకు దిగాడు. దీంతో తన చిన్న భార్యకు తెలియకుండా కొడుకు చంపేస్తా అనడంతో భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు తండ్రి.వినయ్ రెడ్డి పేరున భూమి కాగానే రాజీరెడ్డిని, రాజిరెడ్డి తల్లి వనమ్మను,రెండో భార్య యశోదను, కుమార్తెను ఇంట్లో నుండి 2022 లో బయటకు పంపించాడు.కొడుకు భయంతో అన్ని రోజులపాటు భయపడిన ఆ తండ్రి,తన తల్లి అంత్యక్రియల కోసం రెండు నెలల క్రితం ఇంటికి వెళితే అవమానించి ఇంట్లో శవాన్ని వేయనీయకుండా బయట నుండే కార్యక్రమాలు చేయడంపై రాజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశాడు.చుట్టుప్రక్కల ప్రజలు అందరూ వచ్చి నచ్చ చెప్పిన తర్వాత కార్యక్రమాలు చేసుకున్నారు కానీ ఇంట్లోకి మాత్రం రానివ్వలేదు.దీంతో మదనపడిన రాజిరెడ్డి ఎలాగైనా తన కుమారుడికి బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నాడు.ఈ మేరకు వర్ధన్నపేట పోలీసులను,వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు.సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2005 రెవెన్యూ చట్టం ప్రకారం తన బాగోగులు తన భార్య బాగోగులు చూడని తన కుమారుడు వినయ్ రెడ్డి పట్ల చర్యలు తీసుకోవాలని,తనను బెదిరించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమి పట్టా పాస్ పుస్తకం రద్దుచేసి తన పేరిట చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాడు. కుమారుడి నుండి రక్షణ కల్పించాలని ఇటు పోలీసులను,రెవెన్యూ చట్టం ప్రకారం తన భూమి తనకు చెందాలని వినతి పత్రాలు అందజేశాడు.తన తదనంతరం చట్ట ప్రకారం తన వారసులకు,తన కుటుంబ సభ్యులకు ఈ భూమి చెందాలని,అక్రమంగా బెదిరించి ఎక్కించుకున్న భూమిని అందరికీ చెందేలా చూడాలని కోరుతున్నాడు.

## నివాళులు అర్పించిన కౌన్సిలర్



**నర్సంపేట జనవరి 16 తరంగాలు:** నర్సంపేట పట్టణానికి చెందిన ఒకటో వార్డు వాస్తవ్యులు కాకిలేటి విల్సన్ మామ దండమూడి రమేష్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా గురువారం స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన రాణా ప్రతాప్



**నర్సంపేట జనవరి 16 తరంగాలు:** నర్సంపేట పట్టణానికి చెందిన కందికొండ శ్రీనివాస్ సతీమణి కందికొండ స్వప్న అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గురువారం స్వప్న పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వప్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. స్వప్న మృతదేహానికి నివాళులు అర్పించిన వారిలో బిజెపి ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## నీలం దుర్గేష్,పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జాటోత్ హరీష్ నాయక్



**కేసముద్రం, జనవరి 16, (తరంగాలు)** కేసముద్రం మండలంలో నీలం దుర్గేష్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా మిఠాయి తినిపించి శాలువతో సత్కరించిన కేసముద్రం మాజీ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీష్ నాయక్,ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ నజీర్ అహ్మద్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ బి ఆర్ఎస్ మండల నాయకులు కొమ్ము రాహుల్, తరసింగ్, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 20వేలు అందజేసిన మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి**



**చెన్నారావుపేట,జనవరి 16, తరంగాలు:** చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, అమీనాబాద్ మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ కాళకొండ లక్ష్మణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, ఖాదర్ పేట బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతం మహేందర్, మాజీ వార్డ్ మెంబర్లు ఎరుకల రాజ్ కుమార్, తోట రమేష్, అమీనాబాద్ సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, యూత్ అధ్యక్షులు పెండ్లి రాజశేఖర్,గ్రామ పార్టీ నాయకులు పెంతల బుచ్చిరెడ్డి, పెండ్లి కొమురెల్లి, పెంతల రవి,విజేందర్, మల్లయ్య,గణేష్,రాజేష్, రంజిత్, రాజు,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# జైపాల్ రెడ్డి ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం






**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**
**-మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు**

**పాలకుర్తి,16జనవరి,తరంగాలు :** మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.గురువారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి, అత్యుత్తమ పార్లమెంటరీ అవార్డు గ్రహీత జైపాల్ రెడ్డి 83వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజాసేవా తత్పరత, పార్లమెంటరీ నైపుణ్యాన్ని ప్రశంసించారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి జీవితం నుండి నేర్చుకోవాల్సిన విలువలు,ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన సంఘాలు,మహిళా ప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు. జైపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజల సంక్షేమం కోసం నూతన ప్రణాళికలను చేపడతామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ప్రజల్లో జైపాల్ రెడ్డి పట్ల గౌరవాన్ని మరింత పెంచుతూ, ప్రాంతీయ నాయకత్వానికి ప్రేరణగా నిలిచింది.

# మల్లిఖార్జున దేవస్థానంలో మహా సంప్రోక్షణ







**ఐనవోలు,16జనవరి,తరంగాలు:** శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 2025 సంవత్సరం జాతర ఉత్సవాల అనంతరం గురువారం ఆలయ అధికారులు,అర్చకులు మహా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా విఘ్నేశ్వరపూజ పుణ్యాహవాచనము, సంప్రోక్షణ మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకములు,అన్నపూజ మహానివేదన నీరాజన మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ సమారాదన మహదాశీర్వచనము పండిత సన్మానములు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్,ఐనవోలు మధుకర్ శర్మ,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ,అర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజినెస్

## క్యూ3లో అదరగొట్టిన ఇన్ఫోసిస్.. నికర లాభాల్లో 11.5శాతం వృద్ధి..!




దేశీయ ఐటీ సర్వీసుల దిగ్గజం ఇన్ఫోసిస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో అదరగొట్టింది. 2023-24తో పోలిస్తే 2024-25 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో 11.46శాతం నికర లాభాలు పెంచుకున్నది. ఈ ఏడాది తృతీయ త్రైమాసికంలో రూ.6,806 కోట్ల కన్సాలిడెటేడ్ నికర లాభం గడించింది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.6,106 కోట్ల నికర లాభం మాత్రమే గడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై -సెప్టెంబర్ త్రైమాసికంలో నికర లాభం రూ.6,506కోట్ల నుంచి 4.6 శాతం పెంచుకున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా ఆదాయం 7.58 శాతం పెంచుకుని రూ.38,821 కోట్ల నుంచి రూ.41,764 కోట్లకు చేరుకున్నట్లు ఇన్ఫోసిస్ గురువారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో రూ.40,986 కోట్లతో పోలిస్తే, రెవెన్యూలో 1.9శాతం మోస్తరు వృద్ధి సాధించింది. నిర్వహణ లాభాల్లో 21.3 శాతం వృద్ధిరేటును ఇన్ఫోసిస్ నమోదు చేసింది. క్లయింట్లకు దగ్గర కావడంపై కేంద్రీకరించామని ఇన్ఫోసిస్ సీఈఓ కం మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్ తెలిపారు. వైవిధ్యభరితమైన డిజిటల్ ఆఫరింగ్స్‌తో విజయం సాధించగలమని చెప్పడానికి తమ ఆర్థిక ఫలితాలే నిదర్శనం అని చెప్పారు. సీజనల్‌గా బలహీన వాతావరణంలోనూ నిర్వహణలోనూ, లాభాల్లోనూ వృద్ధి సాధించామన్నారు. జనరేటివ్ ఏఐతోపాటు ఏఐ సామర్థ్యం పెంచుకోవడంపై దృష్టి సారించామన్నారు. డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీలో కొత్తగా 5,591 మంది ఉద్యోగులు చేరారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,23,379 మందికి చేరుకున్నది.

# రెండు నెలల గరిష్టానికి బంగారం ధర.. రూ.94 వేలకు కిలో వెండి.



ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడం, జ్యువెల్లర్లు, రిటైలర్ల నుంచి డిమాండ్ పెరగడంతో గురువారం బంగారం, వెండి ధరలు ధగధగమెరుస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో గురువారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.500 వృద్ధితో రూ.81,300లకు చేరుకున్నది. బుధవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాముల ధర రూ.80,800 వద్ద ముగిసింది. ఆభరణాలను తయారు చేసేందుకు వినియోగించే 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర సైతం రూ.500 పెరిగి రూ.80,900 వద్ద స్థిర పడింది. బుధవారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.80,400 వద్ద ముగిసింది. మరోవైపు గురువారం కిలో వెండి ధర రూ.2,300 వృద్ధితో రూ.94,000లకు చేరుకుంది. బుధవారం కిలో వెండి ధర రూ.91,700 వద్ద నిలిచింది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గురువారం గోల్డ్ కాంట్రాక్ట్ ఫిబ్రవరి డెలివరీ (బంగారం తులం ధర) రూ.297 (0.38 శాతం), పెరిగి 79,007లకు చేరుకుంది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతో ఎంసీఎక్స్‌లో బంగారం తులం ధర రూ.79వేల ఎగువన ట్రేడ్ అవుతున్నదని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతీన్ త్రివేది తెలిపారు. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ మీద రూపాయి మారకం విలువ 16 పైసలు పతనమై రూ.86.56లకు పడిపోయింది. క్రూడాయిల్ ధరలు పెరిగిపోవడంతోపాటు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించడంతో రూపాయి విలువ పతనమైంది. మరోవైపు, కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.654 (0.7 శాతం) వృద్ధితో రూ.93,510 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.70 డాలర్లు వృద్ధి చెంది 2,737.50 డాలర్లకు చేరుకుంది. అంచనాలకు అనుగుణంగానే డిసెంబర్ అమెరికా రిటైల్ ద్రవ్యోల్బణం వస్తుందన్న అంచనాల మధ్య బంగారానికి అదనపు మద్దతు లభించిందని జతిన్ త్రివేది తెలిపారు. అమెరికా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తుందని భావిస్తున్నారు. ఇక మరోవైపు, ఆసియా మార్కెట్ ట్రేడింగ్ టైంలో అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 1.28 శాతం వృద్ధి చెంది 31.94 డాలర్లు పలికింది.

# నష్టాల్లో రూపాయి.. మళ్లీ 21 పైసలు క్షీణత

## 86.61కి మారకం విలువ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ క్షీణించింది. రికార్డు స్థాయిల నుంచి కోలుకున్నట్టే కనిపించినా.. గురువారం నష్టాలకే పరిమితమైంది. 21 పైసలు పడిపోయి 86.61కి చేరింది. అంతకుముందు రెండు రోజులు 30 పైసలు పెరిగిన విషయం తెలిసిందే.ఇక సోమవారం ఒక్కరోజే 66 పైసలు పతనమై మునుపెన్నడూ లేనివిధంగా 86.70గా నమోదైన సంగతి విదితమే. కాగా, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడం, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఎగబాకడం, విదేశీ పెట్టుబడులు దేశీయ మార్కెట్ల నుంచి తరలిపోతుండటం వంటివి రూపాయిని కూలదోశాయి.



# టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా సిద్ధంగా ఉన్నా

## ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ కెవిన్ పీటర్సన్



ఆస్ట్రేలియా టూర్‌లో ఘోర పరాజయం తర్వాత టీమిండియాలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుత కోచింగ్ సెటప్‌పై బీసీసీఐ సంతోషంగా లేదనే వార్తలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు, టీమ్ ఇండియాకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు కూడా ఉన్నారు. వీరి పనితో బీసీసీఐ సంతృప్తి చెందలేదు. అందుకే ఇప్పుడు బ్యాటింగ్ కోచ్ కోసం వెతుకుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బ్యాటింగ్ కోచ్ బాధ్యత ఎవరు తీసుకుంటారనేది ప్రశ్నగా మారింది. అయితే, ఈ పాత్రను పోషించేందుకు ఇంగ్లండ్ మాజీ బ్యాట్స్‌మెన్ కెవిన్ పీటర్సన్ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాడు. టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా తాను అందుబాటులో ఉన్నానని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ తెలిపాడు. కెవిన్ పీటర్సన్ తన సంచలన ప్రకటనలకు ప్రసిద్ధి చెందాడు. %ళ% లో చాలా చురుకుగా ఉంటాడు. టీమిండియా బ్యాటింగ్ కోచ్‌ని నియమించుకోబోతోందని సోషల్ మీడియాలో వార్తలు వ్యాపించాయి. ఈ మాజీ బ్యాట్స్‌మెన్ తాను అందుబాటులో ఉన్నానంటూ రాసుకొచ్చాడు. పీటర్సన్ చేసిన ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కెవిన్ పీటర్సన్ దక్షిణాఫ్రికాలో జన్మించాడు. అయితే, అతను ఇంగ్లాండ్ తరపున 104 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 47 కంటే ఎక్కువ సగటుతో 8181 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 23 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలు వచ్చాయి. ఇది కాకుండా, పీటర్సన్ ఇంగ్లాండ్ తరపున 136 ODI మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 40 కంటే ఎక్కువ సగటుతో 4440 పరుగులు చేశాడు. పీటర్సన్ అంతర్జాతీయ వన్డేల్లో 9 సెంచరీలు సాధించాడు. పీటర్సన్ 37.93 సగటుతో 1176 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 141 కంటే ఎక్కువ. పీటర్సన్ మూడు ఫార్మాట్లలో అద్భుతమైన బ్యాట్స్‌మెన్ అని స్పష్టంగా చెప్పవచ్చు. ఇది కాకుండా, పీటర్సన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 49.76 సగటుతో 16522 పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు ఉన్నాయి. లిస్ట్ ఏలో అతని పేరు మీద 15 సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పీటర్సన్ అత్యుత్తమ స్కోరు 355 పరుగులు. కెవిన్ పీటర్సన్ గొప్పదనం ఏమిటంటే, అతను పేస్, స్పిన్ బౌలర్లకు వ్యతిరేకంగా చాలా విజయవంతమయ్యాడు. స్పిన్నర్లను ఆడే టెక్నిక్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా నేర్పించాడు. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత, ఇంగ్లండ్ టూర్‌లో టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆడాల్సి ఉంది. ఇందులో పీటర్సన్ కీలక పాత్ర పోషించగలడు. ఇంగ్లండ్‌లో చాలా కాలం గడిపిన అతను అక్కడి వాతావరణం, పిచ్ స్వభావం, బౌలర్ల మైండ్‌సెట్‌ని అర్థం చేసుకున్నాడు. సహజంగానే, విరాట్ కోహ్లీ వంటి బ్యాట్స్‌మెన్‌లకు పీటర్సన్ సహాయం చేయగలడు.

# ఫామ్‌లోకి వచ్చేందుకు డొమెస్టిక్ క్రికెట్ బెస్ట్

## యువరాజ్ సింగ్

ఫామ్‌లో లేని ఆటగాళ్లు ఏ ఎత్తులో ఉన్నా.. దేశవాళీ క్రికెట్ ఆడాలని భారత మాజీ బ్యాట్స్‌మెన్ యువరాజ్ సింగ్ సూచించాడు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టుల్లో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ పేలవమైన ఆటతీరుతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఇద్దరి ఆటగాళ్లను దేశవాళీ క్రికెట్ ఆడాలని పలువురు మాజీలు సూచించారు. ఈ క్రమంలోనే యువరాజ్ సింగ్ ఫామ్ లేక ఇబ్బందిపడుతుంటే, సమయం ఉంటే ఖచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలని తాను భావించానని సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రారంభ కార్యక్రమంలో పేర్కొన్నాడు.







# స్పోర్ట్స్

## టీమిండియా ఆటగాళ్లకు బీసీసీఐ షాక్..! మళ్లీ అమలులోకి యో యో టెస్ట్..?



టీమిండియా వరుస సిరీస్‌లలో ఓటమి చవిచూసింది. మరీ ముఖ్యంగా హెడ్‌కోచ్‌గా గంభీర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత క్రికెట్ జట్టు ప్రదర్శన ఏమాత్రం బాగా లేదు. ఆటగాళ్ల పేలవమైన ఫామ్ కారణంగా వరుస సిరీస్‌లలో పరాజయం పాలైంది. ఈ క్రమంలో బీసీసీఐ కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా కొనసాగిన సమయంలో అమలులో ఉన్న పాత ఫిట్‌నెస్ టెస్ట్ రూల్స్‌ను తిరిగి ప్రవేశపెట్టేందుకు బీసీసీఐ ప్లాన్ చేస్తుందని సమాచారం. అయితే, ఆటగాళ్లపై పనిభారం, ప్రయాణాన్ని పరిగణలోకి తీసుకొని బోర్డు గతంలో అమలులో ఉన్న యో-యె ఫిట్‌నెస్ టెస్ట్‌ను రద్దు చేసింది. ఈ తాజాగా ఈ విధానాన్ని మళ్లీ తీసుకురావాలని యోచిస్తున్నట్లుగా బీసీసీ వర్గాలు తెలిపాయి. కఠినమైన ఫిట్‌నెస్ టెస్ట్‌తో ఆటగాళ్లు ఇబ్బందులుపడుతున్నారనే కారణంతో యో యో టెస్ట్‌ను బీసీసీఐ పక్కన పెట్టింది. తాజాగా ఐదైనా సిరీస్ కోసం జట్టును ప్రకటించే సమయంలో తప్పనిసరిగా ఫిట్‌నెస్‌ను పరిశీలించేందుకు యో యో టెస్ట్ నిర్వహించాలని వైద్యబృందం నుంచి సూచించినట్లుగా సమాచారం. దాంతో బీసీసీఐ యో యో టెస్ట్‌ను తప్పనిసరి చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. క్రికెటర్లు బిజీ షెడ్యూల్‌తో ఇబ్బందులుపడుతున్న నేపథ్యంలో ఫెట్‌నెస్ టెస్ట్‌పై బీసీసీఐ ఉదాసీనంగా వ్యవహరిస్తూ వచ్చింది. తాజాగా ఆటగాళ్ల ఫామ్ లేమితో పాటు తరుచూ ఆటగాళ్లు గాయాలకు గురవుతుండడం ఇబ్బందికరంగా మారుతున్నది. ఈ క్రమంలో మళ్లీ బీసీసీఐ కఠినమైన యో యో టెస్ట్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇటీవల వరుస సిరీస్‌లలో టీమిండియా ఓటమిపాలైన నేపథ్యంలో బీసీసీఐ తప్పనిసరిగా ఆటగాళ్లు అందరూ దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేక పరిస్థితుల్లో అనుమతి తీసుకున్న ఆటగాళ్లు తప్ప.. మిగతా వారంతా తప్పనిసరిగా దేశవాళీలో ఆడాల్సిందే. మరో వైపు జట్టు పని విధానంలో బీసీసీఐ పలు మార్పులు చేయబోతున్నట్లు తెలుస్తున్నది.




# ‘బ్రహ్మా ఆనందం’ టీజర్ రిలీజ్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘బ్రహ్మా ఆనందం’. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.





# అజిత్ ‘పట్టుదల’ ఫస్ట్‌లుక్ విడుదల

తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘విడాముయర్చి’ . ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకు జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్– త్రిష కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.

# ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్

అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం ‘ది రాజా సాబ్’ చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. ‘ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు’ అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన–దర్శకత్వం: మారుతి.



# మిగిలిన వారు సేఫ్‌గా ఉన్నారు - కరీనాకపూర్



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో నటుడి ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. ‘నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో చోరీకి యత్నం జరిగింది. ఓ దుండగుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబంలోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు’ అని పేర్కొంది. ఈ మేరకు స్టేట్‌మెంట్ విడుదల చేసింది. సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి ఎంతగానో కలిసివేసింది : చిరంజీవి



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**